## క్లుప్తంగా

### మండల కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గ సభ్యులు

పెంచికల్‌పేట్: సమగ్రశిక్ష ఉద్యోగుల మండల కార్యవర్గాన్ని జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పుల మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్.కవిత, అధ్యక్షురాలిగా పి.సుమతి, ఉపాధ్యక్షురాలుగా కళ్యాణి, సుజాత, ప్రధాన కార్యదర్శిగా దూగుంట శ్రీనివాస్, కోశాధికారిగా శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులుగా ఏ.శారద, జ్యోతి, ప్రవీణ్ బేగం, మోహన కుమారి, శ్రీవెన్నెల, లావణ్య, సంగీత ఎన్నికయ్యారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు కాలనీలోకి కొండచిలువ



స్థానికుల చేతిలో హతమైన కొండచిలువ

రెబ్బెన: మండల కేంద్రంలోని జర్నలిస్టు కాలనీలో బుధవారం రాత్రి కొండ చిలువ సంచరించింది. జనావాసాల్లో ప్రత్యక్షం కావడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. సుమారు 6 ఫీట్ల పొడవైన కొండచిలువ కాలనీ వెనుకభాగంలో వట్టివాగు కాలువ గుండా ఇళ్ల మధ్యలో సంచరించింది. అటుగుండా జాతీయ రహదారి సర్వీసు వద్ద రాగా స్థానికులు గమనించి కర్రలతో కొట్టి చంపారు.

### పాఠశాలలో సన్మానం వివాదాస్పదం

చింతలమానెపల్లి: మండలంలోని పాల్వాయినగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన సన్మాన కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా పాఠశాలలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, మాజీ హెచ్‌ఎం దేవాజీ, నాయకులు డుబ్బుల వెంకన్న, ఎల్ములె మల్లయ్య, రౌతు అశోక్, మండల నోడల్ అధికారి జయరాజ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనిపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం విమర్శలు గుప్పించారు. స్వాతంత్య్ర వేడుకలను అవమానిస్తూ ఉపాధ్యాయులు పాఠశాలలో సన్మానం నిర్వహించడం సరికాదన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు, స్వచ్ఛంద, సమాజసేవకులకు సన్మానాలు నిర్వహించాల్సిన చోట రాజకీయ నాయకులకు సన్మానం నిర్వహించడాన్ని ఆయన ఖండించారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

### గాలివాన బీభత్సం



రోదిస్తున్న బాధితురాలు

చింతలమానెపల్లి: మండలంలో గురువారం గాలివాన భీభత్సం సృష్టించింది. ఖర్జెల్లి గ్రామంలో వ్యవసాయ కూలీ నాయిని తులసి ఇల్లు కూలింది. భారీ గాలులతో ఇంటి పైకప్పుతో సహా కూలిపోయింది. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితులు వేడుకుంది.

### ఉత్తమ ఎస్సైగా మధుకర్



పురస్కారం అందుకుంటున్న మధుకర్

కౌటాల: స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా కౌటాల ఎస్సై ఎస్.మధుకర్‌కు ఉత్తమ ఎస్సైగా పురస్కారం అందుకున్నారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ శ్రీనివాస్ ఆయనకు ఈ పురస్కారం అందించారు. కౌటాల పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో ఆయనకు ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైని ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

### డ్రెయినేజీలో పడి లేగదూడ మృతి

ఆసిఫాబాద్: జిల్లాకేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో గురువారం రాత్రి ఓ ఆవుదూడ డ్రెయినేజీలో పడింది. స్థానికులు గమనించి బయటకు తీసినప్పటికీ కొంత సేపు విలవిలలాడిన దూడ మృతి చెందింది.



తిర్యాణి: ఎంపీడీవో కార్యాలయంలో..



ఆసిఫాబాద్‌రూరల్: మోతుగూడలో..



కౌటాల: స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



కాగజ్‌నగర్‌రూరల్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

## జాతీయజెండా రెపరెపలు

**78వ స్వాతంత్ర్య వేడుకలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, పోలీసుస్టేషన్లు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మహనీయుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. త్రివర్ణ పతాకాలను చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఆయా చోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. స్వాతంత్ర్య పోరాటం చేసి ప్రాణాలర్పించిన మహనీయులు, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.** - సాక్షి నెట్‌వర్క్

- కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్యే హరీశ్‌బాబు సర్‌సిల్క్‌లోని తన నివాసంలో, గాంధీచౌక్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రజా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. బస్టాండ్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, మార్కెట్ ఏరియాతోపాటు కూడళ్లలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, కాపువాడలో మాజీ జెడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ షాహీన్‌సుల్తానా జెండాలను ఎగురవేశారు.



కాగజ్‌నగర్‌రూరల్: జెండా వందనం చేస్తూ..



జెండా ఎగురవేస్తున్న రావిశ్రీనివాస్



రెబ్బెన: జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రామ్మోహన్‌రావు



కెరమెరి తహసీల్దార్ కార్యాలయంలో..



దహెగాం: జెండా వందనం చేస్తూ..



దహెగాంలో..



లింగాపూర్: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోకేందర్



కెరమెరి: వేషధారణలో చిన్నారులు



లింగాపూర్: ఎంపీడీవో కార్యాలయంలో..



పెంచికల్‌పేట్: నృత్యం చేస్తున్న విద్యార్థులు



దహెగాంలో.. ఎంపీడీవో రాజేందర్



జిల్లా లైబ్రరీలో..అదనపు కలెక్టర్ దీపక్ తివారి



కౌటాల: సహకార సంఘం కార్యాలయంలో ..



వాంకిడి తహసీల్దార్ కార్యాలయంలో..



లింగాపూర్: నృత్యం చేస్తున్న కస్తూర్బా విద్యార్థినులు



బీజేపీ కార్యాలయంలో..



గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో..



పొట్టి శ్రీరాములు చౌక్‌లో..



భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో స్టాల్



బెజ్జూర్: తహసీల్దార్ కార్యాలయంలో..



చింతలమానెపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మునావర్ షరీఫ్



రెబ్బెన: కైరిగాంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో శంకరమ్మ

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కెరమెరి: సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని సమగ్రశిక్ష జిల్లా అధ్యక్షుడు తుకారాం స్పష్టం చేశారు. మండలంలోని మోడి గ్రామంలో కేజీబీవీలో గురువారం సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత కొంత కాలంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకు ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. సమగ్రశిక్షలో అన్ని సంఘాలు ఏకతాటిపై వచ్చి ఉద్యమం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలు సంఘం బలోపేతం చేయాలని, నిరవధిక సమ్మె చేస్తేనే ఫలితం వస్తుందని,మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు సమష్టి నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లా నాయకులు సందీప్, నగేశ్, దేవేందర్, రాజేశ్, ఎస్‌వో మీనా కుమారి ఉన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

కేజీబీవీలో కెరమెరి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.రక్షణ(సీఆర్టీ), గౌరవఅధ్యక్షురాలిగా పెద్దల మీనా(ఎస్‌వో), ఉపాధ్యక్షురాలుగా జమున(సీఆర్టీ), వైఅశ్విని(ఎంఐఎస్ కోఆర్డినేటర్), ప్రధాన కార్యదర్శిగా మహేందర్(సీసీవో), సహాయ కార్యదర్శిగా జ్యోష్ణ, కోశాధికారులుగా వినోద(సీఆర్టీ), వై.అశ్విని, అధికారి ప్రతినిధిగా ఆనంద్, మీడియా ప్రతినిధిగా జె.డిగంబర్, సలహాదారుగా శిరీష, భారతి, ఫయ్యాజ్ ఉర్ రహమాన్, భాగ్యలక్ష్మి, భోజన్న ఎన్నికయ్యారు.



ఎన్నికైన సభ్యులతో సమగ్రశిక్ష జిల్లా ప్రతినిధులు

## నేటి బంద్‌కు సహకరించాలి

ఆసిఫాబాద్‌అర్బన్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శుక్రవారం బంద్‌కు ఆసిఫాబాద్ హిందూ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల అంజనేయులు తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బంద్‌కు వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థలు ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, ఆసిఫాబాద్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వైరాగడె మనోజ్, ఇతర సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు లింగయ్య, శ్రీకాంత్, తిరుపతి, అంజయ్య, సునీల్, పవన్, మధుకర్, సంజీవ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్‌లో..**

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ పట్టణ బంద్ నిర్వహిస్తున్నట్లు హిందు సంఘాల నాయకులు తెలిపారు. వ్యాపారులు, విద్యాసంస్థలు శుక్రవారం స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.

**రెబ్బెనలో..**

రెబ్బెన: మండల బంద్‌కు ప్రజలు సహకరించాలని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో బంద్‌కు తీర్మానం చేశారు. బంద్‌లో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం భారీ బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో హిందు ఉత్సవ కమిటీ సభ్యులు గోలెం తిరుపతి, సత్యనారాయణ, శ్రీనివాస్, సంజీవ్, రాంబాబు, మల్లేశ్, మాజీ జెడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీటీసీ మధునయ్య, నాయకులు నవీన్‌గౌడ్, సచిన్‌జైస్వాల్, శంకర్ పాల్గొన్నారు.

## సమష్టి కృషితో ఏరియాకు పూర్వ వైభవం

- బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన(ఆసిఫాబాద్): సమష్టి కృషితో బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియాలో ఎంపికైన ఉత్తమ ఉద్యోగులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త గనుల ఏర్పాటుతో ఏరియా మళ్లీ గత వైభవాన్ని సంతరించుకుంటున్నారు. త్వరలో గోలేటి, ఎంవీకే ఓసీపీలు ప్రారంభం కానున్నాయని అన్నారు. గోలేటి ఓసీపీని త్వరితగతిన ప్రారంభించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఉమారాణి, కైరిగూడ పీవో నరేందర్, సీహెచ్‌పీ ఎస్ఈ కోటయ్య, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, కైరిగూడ మేనేజర్ ప్రవీణ్ ఫాటింగ్, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శులు రాజేష్, చంద్రశేఖర్, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జాతీయజెండా ఎగురవేస్తున్న జీఎం శ్రీనివాస్



ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

## జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి

వాంకిడి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఎంపీడీవో సఋల్లాఖాన్ తివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంలో జెండాలో పూలు కట్టిన ముడి తొలగకపోవడంతో అధికారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కొద్ది సేపు జెండా తాడును గట్టిగా లాగి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సిబ్బంది ఓ టేబుల్ పైకి ఎక్కి ముడి విప్పాల్సి వచ్చింది. త్రివర్ణ పతాక ఆవిష్కరణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని పార్టీల నాయకులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



టేబుల్ ఎక్కి జెండాకు పడ్డ ముడి విప్పుతున్న సిబ్బంది

### లాభాల వాటా చెల్లించాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కంపెనీ లాభాల నుంచి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం సీసీసీ గెస్టు హౌజ్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్‌రావును ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డీ.బ్రహ్మానందం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. లాభాల్లో మాత్రం వాటా ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటా ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బీ.జనక్‌ప్రసాద్, యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి, నాయకులు త్రిమూర్తులు, శ్రీను, సుధాకర్, రామన్న, రవి, సురేశ్, శోభ పాల్గొన్నారు.